క్లుప్తంగా

యువజన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా నరసింహ


నర్సింహ

వలిగొండ : యువజన కాంగ్రెస్ వలిగొండ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పట్టణ కేంద్రానికి చెందిన ఎదురుగట్ల నరసింహను నియమిస్తూ మండల అధ్యక్షుడు పూసుకూరి లింగస్వామి శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ సయ్యద్ బాబా, నరేంద్ర, వెంకటేశం, గోపాల్, శివ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : మైనార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్‌ను ప్రకటించిందని కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీయోద్దిన్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సయ్యద్ రాషేద్‌హుస్సేన్, మహ్మద్ బాబా, ఫయాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మోత్కూరు : మున్సిపాలిట పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన 5వ వార్డు కౌన్సిలర్ మలిపెద్ది రజితారామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చేతరాశి వీరస్వామిలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల యాదగిరిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరితో పాటు చింతల నారాయణరెడ్డి, చింతల చిన్న వెంకట్‌రెడ్డి, సోమ వెంకన్న, మలిపెద్ది శ్రీకాంత్‌రెడ్డి, మొగుళ్ల వెంకట్‌రెడ్డి, లింగాల నారాయణరెడ్డిలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ముక్కాముల సోమేష్, మాజీ ఉప సర్పంచ్ నకిరేకంటి రామనర్సింహ, బత్తిని గోపాల్, లోతుకుంట డేగయ్య, బండారు పాపయ్య, బోటిక మధులు శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ఎర్ర జంగయ్యగౌడ్, నాయకులు ఢిల్లీ రంగారెడ్డి, వల్లపు మల్లేష్, పెద్ద వెంకటేష్, రాములు ఉన్నారు.

వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి వలసలు

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు నాయకులు శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో రాజాపేట మండలం బేగంపేటకు చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు బొమ్మగాని కర్ణాకర్, వార్డు సభ్యులు మూల రాములు, సీనియర్ నాయకులు కాసుల శ్రీను, యూత్ అధ్యక్షుడు ఆకుల మహేష్, తుర్కపల్లి మండలం మాధాపూర్‌కు చెందిన గ్రామశాఖ ఉపాధ్యాక్షులు నీల మహేష్, సీనియర్ నాయకులు దండు యాదగిరి ముదిరాజ్, గుండాల మండలం పెద్దపడిశాలకు చెందిన అవిరేండ్ల రామలింగయ్య, ఆకుల శ్రీను, పందిరి ఉపేందర్, బొమ్మలరామారం మండలం ఫక్కీర్‌గూడెం గ్రామానికి చెందిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు జోగు మహేష్, కాంగ్రెస్ నాయకులు కొలిపాక బాలరాజు, దాసరి బాలరాజు, మాచాన్‌పల్లికి చెందిన ఉప సర్పంచ్ వైల నరేందర్‌రెడ్డిలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ పంబ కర్ణాకర్, ఎంపీటీసీ ల్యాగల శ్రీలత, సీనియర్ నాయకులు నీల బిక్షపతి, యాదవ సంఘం అధ్యక్షులు ఆకుల నర్సింహులు, గట్టు తేజస్వీ నిఖిల్, మంత్రాల సుమన్, మహదేవుని శ్రీనివాస్, భూసాని వెంకటేష్, జాలిగ కృష్ణ, సీత రాజు, పసుల నాగరాజు, కొమురయ్య, ప్రమోద్, బోయిని లత నర్సింహ, వెంకటేష్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన పలువురు నాయకులు

వలిగొండ : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నర్సింహ, రామస్వామి, దానయ్య ఉన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు శుక్రవారం చలమల్ల కృష్ణా రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ భిక్షంగౌడ్, శ్రీధర్‌బాబు ఉన్నారు.

ఎన్నికలకు సహకరించాలి

అడ్డగూడూరు : అసెంబ్లీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర పోలీస్‌లు బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ మోతీరామ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అవకాశవాద పార్టీలను ఓడించాలి

మోత్కూరు : ప్రజలను మోసం చేసే అవకాశవాద పార్టీలను ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీపీఎం నాయకులు ప్రభాకర్, ముత్తమ్మ, వెంకట్‌రెడ్డి, కొంపెల్లి గంగయ్య, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల స్వీకరణ

- చివరిరోజు భారీగా నామినేషన్లు దాఖలు
- ఆర్డీఓ కార్యాలయాల వద్ద అభ్యర్థుల సందడి

భువనగిరి : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసింది. చివరి రోజు 13 మంది అభ్యర్థులు 17 సెట్లు నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో బీఎస్పీ పార్టీ నుంచి ఉప్పల జహంగీర్, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నుంచి కందాడి మణిపాల్‌రెడ్డి , యుగతులసి పార్టీ నుంచి తోట శ్రీనివాస్, ఆల్ ఇండియా హిందూస్థాన్ కాంగ్రెస్ పార్టీ నుంచి నరేష్ పట్టే. ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి గాడిపల్లి పరమేశ్వర్, స్వతంత్ర అభ్యర్థులుగా ముడావత్ సునీత, మహమ్మద్ అతహార్,సందీప్‌రెడ్డి రవి, గోర్ల ఆంజనేయులు, జిన్నా మల్లేష్, గుండాల లక్ష్మీనారాయణగౌడ్, ఎస్ కిరణ్‌కుమార్, బండారు లింగంగౌడ్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. వీరితో పాటు బీజేపీ అభ్యర్థిగా గూడూరు నారాయణరెడ్డి మరో సెట్ నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తరఫున మరో నామినేషన్‌ను ఆయన కుమార్తె, సీపీఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ తరఫున ఆపార్టీ నాయకులు, స్వతంత్ర అభ్యర్థి గుండు సంజీవులు మరో సెట్‌ను నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి నియోజకవర్గంలో మొత్తం 29 మంది అభ్యర్థులు 44 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్‌ఓ అమరేందర్ తెలిపారు.

భూ నిర్వాసితులు..

బస్వాపురం రిజర్వాయర్ భూ నిర్వాసితుడు, బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన జిన్నా మల్లేష్ భూ నిర్వాసితులకు న్యాయపరంగా నష్టపరిహారం


యాదగిరిగుట్ట : ఆలేరులో నామినేషన్ అందజేస్తున్న బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

చెల్లింపులు జరగలేదని.. భూ నిర్వాసితులకు ప్రభుత్వం చేసిన అన్యాయం పట్ల నిరసనగా నామినేషన్ వేశారు. ఇదివరకే రీజనల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన బాధితులు ఆవుశెట్టి పాండు, మద్దూరి మాధవ రెడ్డి సైతం నామినేషన్ దాఖలు చేశారు. వీరితో పాటు కాంగ్రెస్‌కి చెందిన జిల్లా ఉపాధ్యక్షుడు వల్లందాసు ఆదినారాయణ రెబల్‌గా నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసినందుకు కాంగ్రెస్ పార్టీ షో కాజ్ నోటీసులు సైతం జారీ చేసింది.

యాదగిరిగుట్ట: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. చివరి రోజు కావడంతో..ఆర్డీఓ కార్యాలయాల వద్ద నామినేషన్లు వేసేందుకు వచ్చిన అభ్యర్థులు, వారి అనుచరులతో సందడి వాతావరణం నెలకొంది. చివరి రోజు 14మంది 25 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్‌ఓ వీరారెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ నుంచి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీజేపీ నుంచి పడాల శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ నుంచి కుడుదుల నగేష్, నవ భారత నిర్మాణ సేవ పార్టీ నుంచి ఆరుట్ల వేణు గోపాల్, బీఎస్పీ నుంచి గంధమల్ల లింగస్వామి,


భువనగిరి : ఆర్‌ఓకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న బీఎస్పీ అభ్యర్థి ఉప్పల జహంగీర్


యాదగిరిగుట్ట : ఆర్‌ఓకు నామినేషన్ అందజేస్తున్న కుడుదుల నగేష్

తెలంగాణ పునర్నిర్మాణ పార్టీ నుంచి ప్రహ్లాద్, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జి.మైసమ్మ, అలైన్స్ డెమొక్రటిక్ పార్టీ నుంచి గడ్డమీది శ్రావణి, ఇండియా ప్రజా కాంగ్రెస్ నుంచి శివకుమార్, స్వ తంత్ర అభ్యర్థులుగా భానోతు వెంకటేష్, మొరిగాడి కృష్ణ, కొలిపాక బాలరాజు, శిఖ శ్రీనివాస్, బోదాసు మహేష్, సుంచు దేవయ్య, గున్న శ్రీదేవి, ముడావత్ సునిత, జాలిగం శ్రీకాంత్, ధీరావత్ గోపి నాయక్‌లు తమ నామినేషన్లు వేశారు. ఆలేరు నియోజకవర్గానికి మొత్తం 31 మంది నామినేషన్లు వేయగా.. ఇందులో 49 సెట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.


భువనగిరి : ఆర్‌ఓకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి జిన్నా మల్లేష్


యాదగిరిగుట్ట : ఆలేరులో నామినేషన్ వేస్తున్న నవభారత నిర్మాణ సేవ పార్టీ అభ్యర్థి వేణు గోపాల్


భువనగిరి : నామినేషన్ పత్రాలను అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ముడావత్ సునీత

రైతుబంధు పథకాన్ని ఆపాలని కాంగ్రెస్ కుట్ర

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు పథకాన్ని ఆపాలని కాంగ్రెస్ కుట్ర చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారన్నారు. మూడు గంటల విద్యుత్ చాలంటున్న కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. బీసీలకు టికెట్‌లు ఇవ్వకుండా కాంగ్రెస్, బీజేపీలు నిండా ముంచాయన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలకు మంగళం పాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుషంగల


మాట్లాడుతున్న బూడిద భిక్షమయ్యగౌడ్

సత్యనారయణ,పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, ఎంపీటీసీలు కుర్మిండ్ల అనితా ఈశ్వర్ గౌడ్, వడ్లకొండ ఆనంద్, కొండోజు ఆంజనేయులు, మన్నె శ్రీధర్, కూర వెంకటేష్ గౌడ్, మేడబోయిన గణేష్, పూడూరి నవీన్ గౌడ్, బీరప్ప, కట్టా శ్రీకాంత్ గౌడ్, కుక్కదువ్వు ఉపేందర్, మహేష్ గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘రియల్’ మాఫియా నుంచి ఆలేరును కాపాడాలి

- మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్

యాదగిరిగుట్ట : రియల్ ఎస్టేట్ మాఫియా నుంచి ఆలేరు ప్రజలను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ అన్నారు. శుక్రవారం ఆయన ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాట్లను కబ్జా పెట్టినట్లుగా కాంగ్రెస్ పార్టీని, ఆలేరును కబ్జా పెట్టడం కోసం ప్రయత్నం జరిగిందన్నారు. పార్టీని, ఆలేరు ప్రజలను కాపాడటం కోసం కాంగ్రెస్ పార్టీ తరుపున నామినేషన్ వేసినట్లు వెల్లడించారు. తన జీవితాన్ని ఆలేరు ప్రాంతానికి దారపోశానన్నారు. ఈనెల 15వతేదీ వరకు నాయకత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. జనాభా ప్రాతిపాదికన ఆలేరు నుంచి తనకు టికెట్ ఇస్తామని అధిష్టానం


మాట్లాడుతున్న కుడుదుల నగేష్

చెప్పినట్లు పేర్కొన్నారు. దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మోసం చేశారని, కాంగ్రెస్ సైతం దళిత డిక్లరేషన్ ఇచ్చి తనకు అవకాశం ఇస్తారని భావించానన్నారు. ఇంకా సమయం ఉన్నందున తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానన్నారు. నాయకుడిగా ప్రజలకు సేవ చేయాలే కానీ.. కబ్జాల కోసం, వ్యాపారాల కోసం రాజకీయాలు చేయొద్దన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలన అంతమే లక్ష్యం

ఆలేరురూరల్ :కేసీఆర్ కుటుంబ పాలన అంతమే లక్ష్యమని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీతో వచ్చి తన నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కమిటీ సభ్యుడు సోము వీర్రాజుతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందన్నారు. ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు, రాఘవులు, నరేందర్, శ్రీనివాస్, బడుగు జహంగీర్, రాఘవేంద్ర, మల్లయ్య, మహేష్, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఆలేరురూరల్ : బెల్టు దుకాణలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ దీపిక అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ గల నెలరోజులుగా నిర్వహించిన దాడుల్లో 190 లీటర్ల మద్యాన్ని, 142 లీటర్ల బీరును స్వాధీనం చేసుకుని 112 కేసులు నమోదు చేశామన్నారు. 32మందిని అదుపులోకి తీసుకుని రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

87 కేసులు నమోదు

భువనగిరి క్రైం : భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి పలు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ బి.నాగిరెడ్డి తెలిపారు. ఎన్నికల కోడ్ తదుపరి 87 కేసుల నమోదు, 38 మంది అరెస్ట్, 154 మందిని బైండోవర్ చేసి, 414 లీటర్ల మద్యం సీజ్ చేసి నట్లు తెలిపారు. సీజ్ చేసిన మద్యం, వాహనాల విలువ రూ.39 లక్షలు ఉంటుందని తెలిపారు. ఎలక్షన్ నేపథ్యంలో ఎక్కడైనా మద్యం నిలువ ఉన్నట్లయితే ఎక్సైజ్ టోల్ ఫ్రీ నంబర్ 1800425253 లేదా జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్ 8712658939కు గానీ బి.నాగిరెడ్డి నంబర్లకు ఫిర్యాదు ఇవ్వాలని కోరారు.

31 మద్యం కేసులు నమోదు

మోత్కూరు : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 31 మద్యం కేసులు నమోదు చేసి, 278 లీటర్ల మద్యంతో పాటు రూ.6.50 లక్షల విలువ గల రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని శుక్రవారం ఎక్సైజ్ సీఐ సీహెచ్.చంద్రశేఖర్ తెలిపారు. ఇటీవల సర్కిల్ పరిధిలోని మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, వలిగొండ మండలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయా సందర్భాల్లో పట్టుబడిన మద్యంతో కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. దుప్పల్లి గ్రామంలో ముక్కెర లింగస్వామి వద్ద రూ.5402 విలువ గల 6.92 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కార్లు, ద్విచక్ర వాహనాల విలువ రూ.8.53 లక్షలు ఉంటుందని చెప్పారు.

బెల్టు దుకాణాల్లో తనిఖీలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామంలోని పలు బెల్టు దుకాణాల్లో శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓ దుకాణంలో 5.04లీటర్ల మద్యం, 7.80లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకుని బెల్టు షాపు యజమానిపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ నాగలత తెలిపారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 112 కేసులకు సంబంధించి 26మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


చేనేత కార్మికులను ఓటు అడుగుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

- కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణకేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. పిలాయిపల్లి ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి సహకారంతో మీసాల గణేశ్ రూపొందించిన ఎన్నికల ప్రచార సీడీని ఆవిష్కరించారు. అనంతరం పలు కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఆరు గ్యారంటీ స్కీంలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు ఉచిత విద్యుత్, పిలాయిపల్లి, బునాదిగాని, ధర్మారెడ్డిపల్లి కాల్వల నిర్మాణాలు చేపట్టామన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మూసీ ప్రక్షాళన, మూసీ బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చేయించడంలో విఫలమయ్యారని..పోచంపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దలేకపోయారని విమర్శించారు. కేవలం సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి ఇదే అభివృద్ధి అని ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500కే గ్యాస్ సిలిండర్, బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ నిర్మాణానికి రూ.5లక్షల సాయం అందిస్తామన్నారు. ప్రజలంతా కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

గౌస్‌కొండ గ్రామానికి చెందిన బాలాజీ వడ్డెర సంఘం నాయకులు, పట్టణకేంద్రానికి చెందిన రెడ్డి సంఘం నాయకులు, పద్మశాలీ యువజన సంఘానికి చెందిన నాయకులు, గౌడ్ సంఘం మాజీ అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండి యాదగిరితో పాటు నారాయణగిరికి చెందిన 50 మంది బీఆర్‌ఎస్ నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, నాయకులు గునిగంటి రమేశ్, కీర్తి సంజీవ, గునిగంటి వెంకటేశ్, కుక్క కుమార్, జినుకల కుమార్, మునుకుంట్ల నరేశ్, జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లి, జాలుకాల్వ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని ఎం. తుర్కపెల్లిలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకుడు తుమ్మల యుగంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలుసం సతీష్, బంగారు మహిపాల్,మాద్గుల గిరిబాబు, లోడే వెంకటేశం, మీసాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని ఎర్రంబెల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమములో సింగిల్ విండో మాజీ చైర్మెన్ మందడి లక్ష్మీనరసింహ రెడ్డి, నానం కృష్ణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి


పార్టీలో చేరినవారితో పైళ్ల శేఖర్‌రెడ్డి

- బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేశ్‌ముఖి, పిలాయిపల్లి, పెద్దగూడెం, జగత్‌పల్లి, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి, రామలింగంపల్లి, గౌస్‌కొండ, ఇంద్రియాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో 24 గంటలు కరెంట్ ఇస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో లేని పథకాలను సైతం అమలు చేశారన్నారు. రైతులు బాగుంటే అన్ని కులవృత్తులు సుభిక్షంగా ఉంటాయని భావించి రైతులకు పెట్టుబడి సాయం, ధాన్యానికి మద్దతు ధర కల్పించి రైతు ఆత్మహత్యలు లేని తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు..

మండలంలోని పెద్దగూడెం, జూలూరు. పిలాయపల్లి గ్రామాల నుంచి వివిధ యువజన సంఘాల నాయకులు, మున్సిపాలిటీకి చెందిన జిట్టా బాలకృష్ణా రెడ్డి అనుచరులు బాలెం రామకృష్ణతో పాటు 20 మంది యువకులు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ముత్యాల మహిపాల్ రెడ్డి, సర్పంచ్‌లు దుర్గం స్వప్న నరేశ్‌యాదవ్, అందెల హరీష్, నోముల ఎల్లారెడ్డి, మన్నె పద్మారెడ్డి, యాకరి రేణుక నర్సింగ్‌రావు, గోడశ్ల ప్రభాకర్, మట్ట బాలమణి సుదర్శన్, రమావత్ రాములునాయక్, దొడ్డి అలివేలు, పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు బందారపు సుమలత లక్ష్మణ్, శంకరమ్మ కిష్టయ్య, యాదగిరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకరెడ్డి, కార్యదర్శులు చిల్వేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మణ్, పక్కీరు సుధాకర్‌రెడ్డి, ప్యాట చంద్రశేఖర్, బండి కృష్ణ, నోముల మాధవరెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డి గెలవాలని పాదయాత్ర

వలిగొండ : బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలవాలని కోరుతూ మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన బీర్‌ఎస్ నాయకుడు ఎలిమినేటి జంగారెడ్డి శుక్రవారం ఆ గ్రామం నుంచి మత్స్యగిరి గుట్ట వరకు పాదయాత్ర చేపట్టారు. మండలంలోని నాగారంలో పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తుమ్మల వెంకట్ రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది ధనుంజయ్య, రాజీరు బాల్ రాజు, ధనుంజయ్య, సత్యనారాయణ ఉన్నారు.

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో కలపాలి

ఆలేరురూరల్ : వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో కలపాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ రాత్రి ఐలమల్లు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన వడ్డెర సంఘం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారన్నారు. అన్ని పార్టీలు వడ్డెర కులస్తులను ఓట్ల కోసమే వాడుకుంటున్నాయని విమర్శించారు. అనంతరం ఆలేరు మండల వడ్డెర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మార్ల సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా కస్తూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా వల్లపు ఎల్లయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా సుధాకర్, అరవింద్, యాదగిరి, యూత్ అధ్యక్షుడు వల్లపు క్రాంతిలను ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, కరుణాకర్, జిల్లా వైస్ చైర్మన్ వల్లపు రమేష్, శ్రీను, సంతోష్, అశోక్, ఉప్పలయ్య, సత్తయ్య, బాలయ్య, లక్ష్మి రజిత, యాదగిరి, అంజయ్య పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేయాలి


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న యాదయ్య

ఆత్మకూరు(ఎం) : రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి ఎం.యాదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రహీంఖాన్‌పేటలో మోత్కూర్ ఎఫ్‌ఎస్‌సీఎస్ (రైతు సేవా సహకార సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏఈఓ సౌమ్య తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన కన్నెరబోయిన నర్సమ్మ కుటుంబాన్ని శుక్రవారం సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్యయాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్కల స్వామి, ఉపసర్పంచ్ కొమ్ము నరేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్‌కు రాజీనామా

తుర్కపల్లి : టీఎస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష పదవికి జేరుపోతుల గిరి రాజీనామా చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ సంఘాన్ని పలువురు సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా అధికార ప్రతినిధి భూషి మహేశ్‌కు అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట మండల మాజీ అధ్యక్షుడు పాంగల మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి పల్లేపాటి బాల్‌నర్సింహ ఉన్నారు.

బొమ్మలరామారం : ఎమ్మార్పీఎస్ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తూడి నారాయణ, మైలారం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఊట్ల ఉపేందర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

మోటకొండూర్: స్వప్రయోజనాలకు ఉద్యమాన్ని వాడుకుంటున్నారని ఆరోపిస్తూ పలువురు టీఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం రాజీనామాచేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి రాజీనామా చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్, బైరపాక నాగరాజు, వెల్మజాల యాదయ్య, వంగపల్లి చిరంజీవి, అశోక్, మండల ఉపాధ్యక్షుడు చంద్రయ్య పాల్గొన్నారు.

బుజిలాపురంలో ఉచిత వైద్యశిబిరం


వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మోత్కూరు : మండలంలోని రాగిబావి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డబ్ల్యూసీడీ, ఎస్సీ డిపార్ట్‌మెంట్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహా రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. వయోవృద్ధులకు సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్లు జంపాల అంజయ్య, ఎస్.ఎన్.చారి, ఉపేందర్, వందన, రేణుక, సర్పంచ్ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి ఎల్.రమేష్, సత్యనాథ్, మంగేష్, పీహెచ్‌సీ వైద్యాధికారి హేమంత్‌కుమార్, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో ఉద్యమకారులకు గౌరవం లేదు

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్‌లో ఉద్యమకారులకు గౌరవం లేదని మాజీ ఎంపీపీ ఎన్నెల సంజీవ రెడ్డి, జేఏసీ మండల కన్వీనర్ చిలువేరు రాజమల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సానాల చంద్రమౌళి, ర్యాకల భిక్షపతి గౌడ్, మేకల ధన్‌రాజ్, లింగ రామచందర్ గుప్త, నర్సింహ, పూడూరి ఆంజనేయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేష్, ఎంపీటీసీలు ఏర్వ హేమంత్ రెడ్డి, ఈదమ్మ, శ్రీహరి, మర్రి కృష్ణారెడ్డి, భగవంతరెడ్డి, చీర సత్యనారాయణ, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, శ్రీరాములు నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.